ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం మీ వరకు సెం మీ 14 4-00
కంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు 8-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాల సెం మీ. రు. 4-00
ప్యానల్స్ క్యాబినెట్ రు. 30-00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు రు. [illegible]
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమాన ద్వారా
ఒక నెలకు	4-30	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం ప్ర

సంపుటి : 13 సంచిక 245 • సికిందరాబాద్ 29—6—1973 శుక్రవారం • 6 పేజీలు : 14 పైసలు

రాష్ట్రసమస్యపై ఆంధ్ర, తెలంగాణ వేర్పాటుకాంగ్రెస్‌వాదుల ఏకాభిప్రాయం

నగరంలో తిరిగి రాజకీయ సంచలనం ప్రారంభం

విభజన తప్ప మరేదీ సంతృప్తికరం కాదని బి. వి. సుబ్బారెడ్డి పునరుద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 28

రాష్ట్ర సమైక్యత పరిరక్షణకోసం ఉమ్మడి విధానాన్ని రూపొందించ డానికి సమైక్యతావాదులు ఇంకా చర్చలు సమాలోచనలు సాగిస్తుండగా రాష్ట్రవిభజనోద్యమానికి సంబంధించిన అన్ని అంశాలపై ఉభయప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ వేర్పాటువాదులు పూర్తిఅగి కారానికి వచ్చినట్టు తెలుస్తున్నది.

ఉభయ ప్రాంతాలకు చెందిన వేర్పాటు కాంగ్రెసు వాదులు నేడు డాక్టర్ ఎం చెన్నారెడ్డి గృహంలో విందు సందర్భంగా సమావేశమై రాష్ట్ర రాజకీయ స్థితిగతులను సమీక్షించారు.

తెలంగాణ కాంగ్రెస్ పోరం అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రాష్ట్రరాజకీయ పరిస్థితిని సమీక్షించి వచ్చే రాత్రి ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి కార్యవర్గం శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన శ్రీ బి. కృష్ణమూర్తి నాయుడు గృహంలో సమావేశమైనది. రాష్ట్ర విభజన లక్ష్యంతో ఉభయ ప్రాంతాల వేర్పాటు వాదులు తమ కార్యక్రమాలను సమన్వయ పరచుకోవడానికి ముమ్మరంగా పయత్నాలు ప్రారంభించారంతో నగరంలో తిరిగి రాజకీయ వర్గాలలో సంచలనం కలిగింది.

కేంద్రమంత్రులు శ్రీయుతులు ఉమాశంకర్ దీక్షిత్, కె. సి పంత్ జూన్ 30న దక్షిణరాష్ట్రాల మండలి సమావేశంలో పాల్గొనడానికి నగరం వస్తున్నారు. రాష్ట్ర రాజకీయ సంక్షోభంపై వారు ఉభయ ప్రాంతాల నాయకులతో సంప్రతింపులు జరుపుతారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య కూడా చర్చలకోసం నగరం వస్తున్నారు

జూన్ 30న ఇక్కడికి వస్తున్న కేంద్ర మంత్రులను ఆంధ్ర వేర్పాటు వాదులు కలుసుకొంటారని పత్రికా ప్రకటన ఆహ్వానం అందితే ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం కార్యవర్గం కేంద్ర మంత్రులతో చర్చలు జరుపటానికి ఇద్దరు ప్రతినిధులను ఎంపిక చేయవచ్చునని శ్రీ బి. వి సుబ్బారెడ్డి చెప్పారు.

కేంద్ర నాయకులు సమస్యను పరిష్కరించాలన్న దృఢసంకల్పాన్ని సూచిస్తే తప్ప తాము చర్చలలో పాల్గొనదలచుకోలేదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. [illegible] తప్ప మరేదీ సంతృప్తికరం కాదని ఆయన తన నిశ్చితాభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు డాక్టర్ చెన్నారెడ్డి సూచించినట్టుగా పజాలి పాయ సేకరణకు మీరు అంగీకరిస్తారా అని ప్రశ్నించగా తాను ప్రతిపాదనను వ్యతిరేకించడం లేదు గాని కేంద్రం అందుకు సమ్మతిస్తుందా అని అనుమానంగా ఉందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

పత్రికా విలేకరులు కాంగ్రెస్ పోరం కార్యాలయానికి వెళ్లి డాక్టర్ చెన్నారెడ్డిని కలుసుకోగా ప్రజాభిప్రాయ సేకరణతో సహా అని అంశాలపై ఆంధ్ర తెలంగాణా కాంగ్రెసు వేర్పాటు వాదుల మధ్య సంపూర్ణ అంగీకారం ఉందని ఆయన చెప్పారు

తెలంగాణా సమైక్యతావాదులు ఢిల్లీలో కేంద్ర నాయకులతో జరుపుతున్న చర్చలు కేవలం "వ్యర్థ ప్రయాస" అని డాక్టర్ చెన్నారెడ్డి వ్యాఖ్యానించారు.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం కార్యవర్గ సమావేశం అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా కాంగ్రెసు వేర్పాటు వాదులతోకలసి ఐక్య కార్యాచరణకు కార్యక్రమాన్ని రూపొందించడానికి కార్యవర్గం సమన్వయ సంఘానికి అధికారం మిచ్చినదని తెలియజేశారు.

ఉభయప్రాంతాల సమన్వయ సంఘాలు కలిసి ఆంధ్ర తెలంగాణా శాసనసభ్యుల సంయుక్త సమావేశం ఏర్పాటుకు తేదీ నిర్ణయించగలవని కూడా శ్రీ నాయుడు తెలిపారు

భవిష్యత్కార్యక్రమం గురించి సమగ్రమైన పథకం రూపొందించి త్వరలోనే సమర్పించాలనేదిగా కార్యవర్గం శ్రీ ముసుస్వామి కమిటీని

(మిగతా 2వ పేజీలో)

కోర్కెల సాధనకు ప్రత్యక్ష చర్య

48 గంటల గడువిస్తూ లోకోసిబ్బంది అల్టిమేటమ్

మద్రాస్, జూన్ 28 (యు.ఎన్.ఐ)

రక్షణ నిబంధనల క్రింద అరెస్టయిన తమ సంఘ ప్రధాన కార్యదర్శి వారువాను 48 గంటలలోగా విడుదల చేయకపోతే ప్రత్యక్ష చర్యకు తలపడగలమని అఖిల భారత లోకో సిబ్బంది సంఘ కేంద్ర కార్యవర్గం నేడు హెచ్చరించింది.

ఉత్తర సరిహద్దు రైల్వేలో ఇటీవల "నిబంధనల మేరకే పని" ఉద్యమం జరిగిన సందర్భంలో శ్రీ వారువాను మరి ఇద్దరిని అరెస్టు చేశారు

రక్షణ నిబంధనల క్రింద వివిధ రైల్వేలలోని లోకో సిబ్బందిపై గెరిల్లా చర్యలకు ఉపక్రమించడానికి రైల్వే మంత్రికి ఆ తీర్మానంలో కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

లోకోసిబ్బందికి ఇనుప పట్టీలపై చర్యతీసుకోవడానికి నిమిత్తం మంత్రి సమక్షంలో రైల్వేశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటుకావాలని కూడా వారు కోరారు

48 గంటలలోగా తమ అభ్యర్థనలపై చర్య తీసుకోకపోతే ఆ తరువాత ఏ క్షణంలోనైనా దేశవ్యాప్తంగా ప్రత్యక్ష చర్యకు దిగవలసిరాగలదని అధ్యక్షుడు రత్నసభాపతి చెప్పారు.

అణ్వస్త్ర యుద్ధప్రమాద నివారణకై ఉపజని బాంబు పరీక్షనిర్వహణ

పెకింగ్ రేడియో వాదన

హాంకాంగ్ జూన్ 28 రాయిటర్ ఎపి)

[illegible] చైనా అణ్వస్త్ర పరీక్ష జరిపినట్టుగా పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

చైనా పశ్చిమ మండలంలో నిన్న మధ్యాహ్నం ఈ పరీక్ష జరిగినట్టు చైనీస్ భాషా ప్రసారంలో పెకింగ్ రేడియో పేర్కొన్నది

"కేవలం రక్షణ" అవసరాలకే ఈ పరీక్ష జరిపామనీ అణ్వస్త్ర రంగంలో పాత రాజ్యాల గుత్తాధిపత్యాన్ని నిర్మూలించడానికి, ఆ విధంగా అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి చైనా ఈ ప్రయోగం జరిపినట్టనీ రేడియో ప్రకటన వివరించింది

ఎట్టిపరిస్థితులలోను, ఎన్నడూ, తాము మొదటగా అణ్వస్త్రాన్ని ఏవ మీదా ప్రయోగించబోమని చైనా పునరుద్ఘాటించింది

"ప్రపంచంలోని శాంతిప్రియులైన ప్రజలందరితోపాటు, చైనా ప్రభుత్వం చైనీస్ ప్రజలు, అణుశస్త్రాల సంపూర్ణ నిషేధం, వాటిని పూర్తిగా నిర్మూలించడానికి ఉదాత్త ఆశయసాధనకే కాంక్షిస్తున్నారు" అని అధికార ప్రకటనను ఉదహరిస్తూ పెకింగ్ రేడియో ప్రకటించింది

ధరల పెరుగుదలపట్ల నిరసనగా జూలై 17న హైదరాబాద్ బంద్

విద్యార్థినాయకుల నిర్ణయం

హైదరాబాదు, జూన్ 28 (ఎ.ఎన్ ఎస్)

నిత్యావసర వస్తువుల ధరలు పరిధిలో పెరగడాన్ని, ప్రభుత్వం ధరల పెరుగుదలను అరికట్టలేకపోవడాన్ని నిరసిస్తూ జూలై 17న హైదరాబాద్ బంద్ జరపాలని విద్యార్థి లోకం నిర్ణయించింది. పాఠశాలల విద్యార్థుల సంఘం నిర్ణయించింది.

రాష్ట్ర మాజీవాది యువజనసభ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విద్యార్థులు ఈ అంశాలపై నిర్ణయం తీసుకున్నారు

బంగ్లాదేశ్‌లో వరదలు: పట్టణ ప్రాంతాలకు వేలాది జనం వలస

ఢాకా జూన్ 28 (రాయిటర్)

వరదలవల్ల ఉత్తరం బంగ్లాదేశ్‌లోని 99 గ్రామాలు జలమయమై పోవడం వల్ల అక్కడి వేలాది పురుషులు స్త్రీలు, పిల్లలు కట్టుబట్టలతోనిస్థితిలో కొందరు చినిగినబట్టలతో తి దితిప్పలేక పట్టణాలవైపు ఎగబాకుతున్నారు.

వరదల కారణంగా ఈవరకే వేలకొలది మందిని ఇతర ప్రాంతాలకు తరలించవలసి వచ్చినది ఈ 99 గ్రామాలలోనూ కనీసం 20 వేలమంది ఉంటుంది

ప్రభుత్వ లెక్కల ప్రకారం వరదలవల్ల 20 లక్షల మంది కష్టనష్టాలకు గురయినారు 50 మంది ఈ వరదలలో మరణించారు. 15 లక్షల గ్రామీణులు వరదలలో చిక్కుపడిపోయారు.

నౌక మునిగి 70 మంది మృతి

మనిలా, జూన్ 28 (ఎ.ఎఫ్ పి)

సెంట్రల్ ఫిలిప్పీన్స్‌లో ఒక దీవిని దిగుతూ దీవికి దాదాపు 400 మంది ప్రయాణీకులను కలుపుకొని వెళ్తున్న నౌక నిన్న సముద్రంలో మునిగిపోయి 70 మంది ప్రయాణీకుల మరణించారనీ వార్తలందినవి.

మునిగిపోయిన వారిలో ఇరువది మంది రైతులు. మిగతా 50 మంది ఆచూకీ తెలియకుండా పోయినట్టు తెలుస్తున్నది. 69 మంది ప్రయాణీకులు నౌక పేరు తెలియదు.

మనిలాకు దక్షిణంగా 568 కిలోమీటర్ల దూరంలో ఉన్న సెబూ రాష్ట్రానికి నిన్న వెళుతున్నామని బయలుదేరినది ఇది సముద్ర తీరంలోని ఇసుకదిబ్బకు తగిలి బయలు నీళ్లలోకి మునిగిపోయినది ఈ ప్రమాదంలోనుండి దాదాపు 320 మందిని రక్షించారు.

ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలగేందుకు ఓర్పుకు అనుమతి

కొత్తనాయకుని ఎన్నికకై పదిరోజుల్లో గుజరాత్ పార్టీ సమావేశం: పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 28 యు ఎన్.ఐ)

గుజరాత్ ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలగాలనే మనశ్శాంతిఓర్పు నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు ఆమోదించింది

కొత్త నాయకుని ఎన్నికకై పదిరోజులోగా లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది

ఆ సమావేశ తేదీని నిర్ణయించి, కొత్త నాయకుని ఎన్నిక సమయంలో పాటించవలసిన ఒక పరిశీలకుని పంపే బాధ్యతను పార్టీ అధ్యక్షుడు శంకర్‌దయాళ్‌శర్మకు అప్పగించారు

జూలై 3వతేదీ 4వతేదీల ఆ సమావేశం జరగవచ్చని తెలుస్తున్నది. ఎవరిని పరిశీలకునిగా పంపుతారనే విషయానికి సంబంధించి శ్రీ స్వరణ్‌సింగ్ పేరు సూచనకు వచ్చింది

కొత్తనాయకుని ఎన్నికలో రాష్ట్ర పార్టీకి స్వేచ్ఛనుంటుందని అరగంటసేపు జరిగిన ఆ సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీచందజిత్‌యాదవ్ చెప్పారు

కొత్తనాయకునిగా లెజిస్లేచర్ పార్టీసభ్యులలోనే ఒకరిని ఎన్నుకుంటారా లేక బయట వ్యక్తిని ఎన్నుకుంటారా అని ప్రశ్నించగా దాని నిర్ణయం చేయవలసినదికూడా రాష్ట్రపార్టీయేనని శ్రీ యాదవ్ సమాధానమిచ్చారు.

శ్రీ ఓర్పు నాయకత్వంపట్ల అవిశ్వాసం పెట్టినూ లెజిస్లేచర్‌పార్టీలోని 70 మంది సభ్యులు సంతకాలుచేసిన లేఖను బోర్డు సమావేశంలో డాక్టర్ శర్మ సమర్పించారు.

పార్టీలో ఐక్యత కాపాడడానికై పదవి నుండి వైదొలగేందుకు అనుమతించవలసిన దని ప్రధానినీ, శ్రీ దీక్షిత్‌నూ నిన్న శ్రీ ఓర్పు కోరారు.

కొత్త నాయకుని ఎన్నికకై సమావేశం జరగవలసిన తేదిగురించి పార్టీ సభ్యులతో సంప్రదించి డాక్టర్ శర్మకు శ్రీ ఓర్పు తదుపరి ప్రకటిస్తారని గుజరాత్ పిసిసి అధ్యక్షుడు జినాభాయ్ దార్జ నేరాతి ఇక్కడి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

ప్రధాని ఇందిరాగాంధీతో తాను పిసిసి కార్యదర్శి జోషి వేర్వేరుగా జరపబోయే సంప్రదింపులు పారదర్శకమైనవి, అదిష్టానవర్గ అభిప్రాయం అనుగుణంగా వ్యవహరిస్తామని తాము హామీ ఇచ్చామని ఆయన చెప్పారు.

కేంద్ర హోంమంత్రి దీక్షిత్ పత్రికలతోకూడా ఆయన చర్చలు జరిపారు.

గుజరాత్ నాయకులు రేపు ఉదయం అహ్మదాబాద్ తిరిగి వస్తున్నారు,

తిరుగుబాటువర్గ బలం పెరుగుదల

అహ్మదాబాద్: 189 మంది సభ్యులు కల కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తమ బలం 82కు పెరిగిందని గుజరాత్ కాంగ్రెస్ తిరుగుబాటు వర్గ నాయకుడు చిమన్‌భాయ్ పటేల్ చెప్పారు

అధికార పక్షం తన 'నిర్బంధ'లో ఉంచిన ఎనిమిది మంది సభ్యులను 'విడుదల చేస్తారనీ, వారుకూడా వస్తున్నారనీ ఇంకా ఎంతోమంది తమతో చేరడానికి ముందుకు వస్తున్నారనీ, ఆ దృష్ట్యా తమ బలం బాగా పెరుగుతోందనీ ఆయన చెప్పారు.

బియ్యంబోకువ్యాపారాన్ని సైతం స్వీకరించాలనేదే నిర్ణయం

వర్కింగ్‌కమిటీచర్చలపైయాదవ్ ప్రకటన: గోధుమ విషయంలో జరిగిన లోపాల సవరణకు చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 28 యు.ఎన్ ఐ)

గోధుమలు బియ్యం బోకు వ్యాపారం స్వాధీనం చేసుకోవాలనే విధానంలో మార్పేమీ లేదని వెనుకకు పోయేదిలేదని కాంగ్రెస్ కార్యవర్గం నేడు పునరుద్ఘాటించినది.

గోధుమసేకరణ కార్యక్రమంలో జరిగిన లోపాలను సవరించుకుంటూ ఆర్థికపంట కాలంలో బియ్యం బోకు వ్యాపార సేకరణ పథకాన్ని దేవట్టాలని వర్కింగ్‌కమిటీ ఒక అభిప్రాయానికి వచ్చింది.

ఈ వ్యాపార స్వీకరణ విధానాని మార్చుకునే సమస్యే ఎన్నడూ ఉత్పన్నం కాలేదని వర్కింగ్‌కమిటీ సమావేశంలో ప్రధానిచెప్పినట్టు తెలిసింది ఆనక్కమాట అనదంతప్ప ఈ విషయంపై జరిగిన చర్చలో ప్రధాని పాల్గొనలేదు

ఇకముందు చిల్లరవ్యాపారాలపై మరింత తీవ్రమైన ఆంక్షలు విధించాలనే వ్యవసాయమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ అభిప్రాయంతో రక్షణమంత్రి జగజీవన్‌రామ్ జేరించినట్టు తెలుస్తున్నది. చిల్లర వర్తకులకు తగు విధమైన ప్రోత్సాహం లభించేటట్టుచేయడం ద్వారా ఈ బృహత్తర పథకం అమలులో వారిని ఉపయోగించుకోవచ్చునని శ్రీ జగజీవన్‌రామ్ అభిప్రాయపడ్డారు

యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్‌కూడా అదే అభిప్రాయం ప్రకటించారు రైతుకు గిట్టుబాటయ్యే ధర లభింపజేయడం పెనేకు పథకం-బియ్యపుధరంకావడమనేది ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఆహార ధాన్యాల దిగుమతులపై అమూల్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించే బదులు భారతీయుడైన వ్యవసాయదారుడే ఇప్పటికంటె ఎక్కువ ధనంచెల్లించడం ఉచితమని ఆయన అన్నారు

అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెట్ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ కె. డి. మాలీయ ప్రభృతులు కోరారు.

కార్యవర్గ సమావేశం నాలుగు గంటల సేపు జరిగిన అనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ చందజిత్ యాదవ్ సమావేశ వివరాలను విలేకరులకు చెప్పారు. ఖరీఫ్ పంట కాలంలోనే బియ్యం బోకు వ్యాపారాన్ని ప్రభుత్వం ఖర్చితంగా చేపడుతుందా అని ప్రశ్నించగా సమాధానం చెప్పడానికి శ్రీ యాదవ్ నిరాకరించారు

గోధుమలు బియ్యం బోకు వ్యాపారం స్వాధీన చేసుకోవడం ప్రభుత్వం పునరాలోచన చేసున్నదంటూ ఇటీవల అపోహలు బయలుదేరాయి ఈ విధానాన్ని మార్చే ప్రసక్తి లేదని ఆ విధానమే కొనసాగుతున్నదని కాంగ్రెస్ కార్యవర్గం స్పష్టం చేసున్నదని శ్రీ యాదవ్ చెప్పారు

రబ్బీ కాలంలో ధాన్యం సేకరణ సంతృప్తికరంగా లేనందువల్ల ఖరీఫ్ కాలంలో బోకు వ్యాపారం స్వాధీనాన్ని వాయిదా వేయాలని ఏ సభ్యుడైనా సూచించారా అని ప్రశ్నించగా లేదని ఆయన సమాధానం చెప్పారు రబ్బీ పంట కాలంలో ధాన్యం సేకరణను ఏర్పడిన పరిస్థితులను తొలగించడానికి రక్షణ చర్యలు గైకొనాలనిసభ్యులు సూచించారు

వచ్చే ఎఐసిసి సమావేశం ఎక్కడ జరగాలనే అంశంపై స్వల్పవర్చమినవా మిగిలిన సమయాన్ని రాబోయే ఆహార పరిస్థితి పై చర్చకే కార్యవర్గం కేటాయించినది. దేశంలో ఆహార పరిస్థితిపట్ల సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారని శ్రీ యాదవ్ చెప్పారు.

రబ్బీ పంటకాలంలో గోధుమ సేకరణ ధర పెరగవలసులేదని, మిగిలిన కొద్ది నెలల కాలంలోను సేకరణ పెంచడానికి పార్టీ స్థాయిలోను, ప్రభుత్వ స్థాయిలోను చర్యలు గైకొనాలని కార్యవర్గం అభిప్రాయపడినది గట్టిగా కృషిచేస్తే ఇంకొక 15 లక్షల నుండి 20లక్షలటన్నులదాకా గోధుమ సేకరణ చేయవచ్చునని కూడా కమిటీ అభిప్రాయపడినది. రబ్బీపంట కాలంలో మొత్తం 80 లక్షల టన్నుల గోధుమల సేకరించాలని లక్ష్యం నిర్ణయించారు ఇంతవరకు 41లక్షల టన్నులు మాత్రమే సేకరణ జరిగినది ఈ సంవత్సరం గోధుమ పంట బాగానే వున్నది. రైతులవద్ద నిల్వలు కూడా బాగానే ఉన్నాయికాని ముందుబాగా ధర రాగలదనే భావంతోవాటిని దాచిపెట్టారని కాంగ్రెస్‌వర్గం అభిప్రాయపడినది.

స్థానిక కొనసాగుతున్న సత్యులు పార్లమెంట్ సత్యులు యీ కార్యక్రమాన్ని అలవరిచే పార్టీల గోధుమలు సేకరణ కార్యక్రమం అమలులో అధికారులు తోడ్పడాలని సమావేశంలో సూచించారు.

పదాతిమంత్రి శ్రీధార్ వ్యవసాయమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అహమ్మద్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతోను విడివిడిగా చర్చలుజరిపి ధాన్యాలసేకరణలో వారెదుర్కొంటున్న పరిణామాలను తొలగించడానికి ప్రయత్నించాలనికూడా సూచించారు

ఏపంచమార్కెట్‌లో ధరలు చాలా అధికంగా ఉన్నందువల్ల భారీ ఎత్తున ఆహారధాన్యాల దిగుమతి సాధ్యంకాదని, దిగుమతులను సాధ్యమైనంతవరకుతక్కువ స్థాయిలో ఉంచడానికి ప్రయత్నించాలని కూడా సూచించారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అహమ్మద్ చర్చను పారంభిస్తూ వివిధ రాష్ట్రాలు అధికంగా మేరకు ధాన్యాన్ని సేకరణచేయక కేంద్ర ప్రభుత్వానికి అశాభంగం కలిగించాయని విమర్శించారు. యు. పి, బీహార్ మధ్య ప్రదేశ్‌తో పాటు హరియానా కూడా వెనుకబడినదని ఒక్క పంజాబ్ మాత్రం లక్ష్యం మేరకు గోధుమ సేకరణ చేసినదని ఆయన చెప్పారు.

భూస్వాములు గోధుమ లెవీ ఇవ్వడం
(మిగతా 2వ పేజీలో)

త్వరలో 450 మంది బెంగాలీల తరలింపు

పాక్ ప్రభుత్వ నిర్ణయం

కరాచి, జూన్ 28 (ఎ. పి)

కొంత మంది విద్యార్థులతోసహా మొత్తం 450 మంది బెంగాలీలు బంగ్లాదేశ్‌కు వెళ్లేందుకు అనుమతిస్తున్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది

పాకిస్తాన్‌నుండి వారు వెళ్ళడానికి వలసిన ఏర్పాటుకూడా చేసున్నట్టు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

యుద్ధఖైదీలను విడుదలచేస్తేనే పరిస్థితిలో మార్పు

పాకిస్తాన్ ప్రభుత్వం వాదన

న్యూఢిల్లీ, జూన్ 28 (యు ఎన్ ఐ)

యుద్ధఖైదీలను విడుదలచేసేవరకూ ఉపఖండ లో పరిస్థితి మెరుగుపడలేదనే అవకాశం లేదని పాకిస్తాన్ నేడు తెలిపింది

యుద్ధఖైదీల విడుదలకోసం పాకిస్తాన్ ఎంతో ఆతురత చెందుతున్నదనీ అయితే దేశగౌరవ పతిష్ఠలను పణంగా పెట్టి ఆ విషయం సాధించుకోవాలనే ఉద్దేశ్యం లేదని ఇస్లామాబాద్‌లో విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పినట్టు పాక్ రేడియో తెలిపింది

జూలై 1న జై ఆంధ్ర జై తెలంగాణా సదస్సు

హైదరాబాదు, జూన్ 23 (యు.ఎన్ ఐ పిటిఐ)

ఆంధ్ర-తెలంగాణాల స్నేహపూర్వక వేర్పాటు లక్ష్యంగా జూలై 1న హైదరాబాదులో జరుగనున్న జై ఆంధ్ర జై తెలంగాణా సదస్సును ఆంధ్ర వేర్పాటు ఉద్యమనాయకుడు శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథం ప్రారంభిస్తారని తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ రెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఈ ప్రకటనచేస్తూ ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభానికు రాష్ట్రాన్ని విభజించడం

(మిగతా 2వ పేజీలో

త్వరలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశావకాశం

రాష్ట్ర నాయకులతో చర్చల ఫలితాన్నిబట్టి అధిష్ఠానవర్గం నిర్ణయం గైకొనే సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 28

ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితిని అలవనా వేసుకునే నిమిత్తం జూలై రెండవ వారంలో లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసే అవకాశం లేకపోతే దని ఇక్కడివర్గీయులు భావిస్తున్నారు

అలాగే రాష్ట్ర నాయకులతో శ్రీయుతులు దీక్షిత్, కె. సి. పంత్‌ల చర్చల సారాంశంపై అది ఆధారపడి ఉంటుంది పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య సలహాకూడా శ్రీ దీక్షిత్‌కు లభించేటట్టు చూసే నిమిత్తం ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లో ఉండవలసిందని శ్రీ రఘురామయ్యను కోరారు.

నాయకత్వ సమస్యపై కూడా నిర్ణయం ప్రకటించవలసినదిగా లెజిస్లేచర్‌పార్టీకి అవకాశం కనిపిస్తున్నది నాయకునిఎన్నిక విషయంలో రాష్ట్ర పార్టీలకే పూర్తిస్వేచ్ఛ కల్పించాలనే కాంగ్రెస్ అధిష్ఠానవర్గమూ తన విధానానికి అనుగుణంగా ఆ విధంగా స్వేచ్ఛ ఇవ్వగలదని భావిస్తున్నారు బీహార్ గుజరాత్ విషయంలో ఆ విధానాన్నే అనుసరించారు ప్రస్తుత నాయకత్వంపట్ల సభ్యులు అంతృప్తి ప్రకటిస్తున్న దృష్ట్యా మైసూర్, మధ్య ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలకు కూడా ఆ విధమైన స్వేచ్ఛ ఇచ్చే అవకాశం కనిపిస్తున్నది

నేడు తెలంగాణ నాయకుల తిరుగు ప్రయాణం

మరింత తీవ్రమైన బీహార్, గుజరాత్ సమస్యలు తటస్థించడంతో ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలోనున్న ఆంధ్రప్రదేశ్ సమస్యగురించి ఆలోచించేవ్యవధి ప్రధానికి లభించనందున ఇక చర్చల రంగస్థలం ఇక్కడి నుండి హైదరాబాద్‌కు మారుతున్నదని పిటిఐ విలేకరి వాసున్నారు

శ్రీయుతులు దీక్షిత్, పంత్‌లతో అరగంట జరుగనున్న చర్చలకు సమాయత్తమయే నిమిత్తం తెలంగాణ సమిక్యతావాదులలోని రెండువర్గాలవారు రేపు ఉదయం హైదరాబాద్ వెళ్ళుతున్నారు.

College of Technology & Engineering
110 సరోజినీదేవిరోడ్ ప్యారడైజ్ × రోడ్స్ సికిందరాబాద్
LAST DATE OF ADMISSION EXTENDED TO 3rd July '73
Classes Commencing from 9th July '73
దిగువ కోర్సులలో బాలురు/బాలికలకు స్వయంగా పోస్టుద్వారా పరీక్ష ముగ్గురు
1. A.M.I.E. సూపర్ డెంట్ సెక్షన్ "ఎ" అండ్ సెక్షన్ "బి" మెకానికల్, ఎలక్ట్రికల్ సివిల్ ఎలక్ట్రానిక్స్ కెమికల్ అండ్ మైనింగ్
2. A.M.I.T.E, టెలికమ్యూనికేషన్స్ సూపర్ డెంట్ సెక్షన్ "ఎ" అండ్ "బి"
3. A.M. Ae. S I. ఏరోనాటికల్ పార్టు I, II & III
4. A.M.I I. Chem. E కెమికల్ స్టూడెంట్ షిప్ పార్టు I & II.
5. I.E R.E (UK) ఎలక్ట్రానిక్, మరియు రేడియో ఇంజనీరింగ్ పై కోర్సులని యు కి ఇక సమానంగా ప్రభుత్వముచే గుర్తించబడినవి
6. A.M.I.A.E, (ఆటోమొబైల్ స్టూడెంట్ షిప్ సెక్షన్ "ఎ" అండ్ "బి"
7. A.M.S.E (UK) మెకానికల్ అండ్ సివిల్
8. L.M.E., L.E,E. & L.C E ఎంటన్స్ అండ్ ఫైనల్ అర్హతలు. మెడిక్ పి యు సి బి ఎస్ సి అండ్ ఇంజనీరింగ్ డిప్లొమా ఈ కింది బాడికి నాన్ మెడికల్ అర్హులు
(ఎ A.M.I M.I. మోటారు ఇండస్ట్రీ (బి) రేడియో ఆపిసర్స్ కోర్సు (సి) రిపేరర్స్ అండ్ ఎయిర్ కండిషనింగ్ (డి) డ్రాఫ్టుమెన్‌షిప్ (మెకానికల్ అండ్ సివిల్
క్లాసులు. ఉదయం/సాయంత్రం కాసులు లేబరీ, వర్క్‌షాప్ డైనింగ్ హాస్టలు వసతి, SCs. & బాలికలకు ఫీజులో కన్సెషన్ ఎడ్మిషన్ ఫారముతో పాస్పోర్టు సైజు ఫోటోతో నగదుగా రు 2/-
మనీ ఆర్డరు ద్వారా రు 2-50
ఆఫీసు టైమింగులు ఉ 9గం నుంచి మ 1గం వరకు మరియు సా 4గం నుంచి రాత్రి 8గం వరకు
Principal,
B. N REDDY, B.F., M.I.E.,
Retd. Chief Engineer (PWD).

పంచాంగం

శుక్రవారం, జూన్ 29

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్రమాది నామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ చతుర్దశి రాత్రి గం 8-52 నిల వరకు తదుపరి అమావాస్య రోహిణి ఉదయం గం 6-45 నిల వరకు తర్వాత మృగశిర రాత్రి (తెల్లవారు జామున) గం 8-45 నిల వరకు వర్జ్యం ఉదయం గం. 11-41 నిల నుండి గం 1-05 నిల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకుములేవనకూ కిడారంగ సంబంధ విషయములకూ గృహ నిర్మాణమందు మార్పులకూ, బంధు మిత్రుల నుండి సహాయ పేక్షలో శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత, నాట్య, చలన చిత్ర రంగ సంబంధ విషయములకూ. పయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకులేవనకూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపార రంగం- వెండి బంగారములు స్థాతువు స్థిరధర తగ్గును. నూనెలు నూనె గింజలు పతి, అవసరార యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

శుక్రవారం 29, జూన్ 1973

సమస్త విలువలకూ తిలోదకాలు

మొత్తంమీద జూన్ మాసంలో కాంగ్రెస్‌పార్టీవారు రసవత్తరమైన నన్నివేళ్లిన్ని సృష్టిస్తూ సంరంభంగా గడిపారు:- కాంగ్రెస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ ఒకరితో ఒకరు పోటీపడి రాజీనామాలు పేస్తున్నారు - పోనీ వాళ్ళ పార్టీవారే రాజీనామాలు చేయిస్తున్నారు:- శ్రీ కేదారపాండేగారి తరవాత గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓఝాగారి వంతు వచ్చింది:- ఆయన రాజీనామా చేసి సింహాసనం దిగడానికి సన్నాహాలన్నీ ముగిశాయి:- రేపోమాపో శుభవార్త ప్రకటిస్తారు:- ఒక్కేక నెలలో ముగ్గురు ముఖ్యమంత్రులు పదవీత్యాగం చెయ్యడం అపూర్వం కాదా? అంతే ప్రోత్సాహకరంగానే ఉంది:- "క్యూ" తరవాత వంతు ఎవరిది:- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేరీగారిదా? లేక పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్‌గారిదా? కాంగ్రెస్‌వారి విషయంలో ఎటూ చెప్పలేము అన్నట్టు, మైసూరు ముఖ్యమంత్రిగారున్నారు ఆయనను విస్మరించడానికి వీలులేదు మాసాలతరబడి కుర్చీలో ఊగిసలాడుతున్నారాయన ఏక్షణాన దొర్లిపోతారో జోస్యం చెప్పడం కష్టం. ఆయన మంత్రులలో ముగ్గురిమీద ప్రస్తుతం తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. ఐనప్పటికీ, వాళ్ళకు ఆయన గొడుగు పడుతున్నారు. అదటుంచి, ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీకి తీవ్రమైన క్లిష్ట పరిస్థితి వచ్చిపడింది. మా మూలు రకానిది కాదు. పంజాబ్ ప్రభుత్వం క్రిందటి జూలై మాసంలో ఒకానొక కమిటిని నియమించింది కాందిశీకుల భూముల క్రయవిక్రయాల లావాదేవీలలో అక్రమాలు జరిగాయనే వదంతులను పురస్కరించుకుని ఆ విషయాన్ని పరిశీలించడానికి ప్రత్యేకంగా శాసనసభ్యులతో నియమించిన కమిటీ అది. శ్రీ హరచంద్‌సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఆ కమిటీ ఒక సంవత్సరంపాటు వృత్తాంతాల నన్నిటిని లోతుగా పరిశీలించి రెండు వందల నాలుగు పేజీల నివేదిక తయారు చేసింది. కమిటీ అభిప్రాయం ప్రకారం, చాలా మంది ప్రముఖులు అక్రమ పద్ధతిలో భూములు క్రయం చేసారు. అలాంటి పెద్దవారిలో పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ దర్బారాసింగ్, వ్యవసాయమంత్రి కెప్టెన్ రతన్‌సింగ్, పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ గుర్మజ్‌సింగ్ ఇత్యాదులు ఉన్నారు వారి బంధువులు కూడా ఉన్నారు. మొన్న మంగళవారంనాడు పంజాబ్ రెవిన్యూమంత్రి శ్రీఉమ్రావ్‌సింగ్‌గారు అవ్యవధిలో పత్రికా విలేకరుల సమావేశం జరిపి కమిటీ నివేదికను బహిర్గతం చేసారు. నివేదిక సారాంశం వెల్లడయ్యేసరికి రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీలో అలజడి ప్రారంభమైంది. తక్షణం లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీని సమావేశపరచి నివేదికాంశాలను ఆసాంతం చర్చించాలని పార్టీప్రముఖులనేకులు పట్టుపడుతున్నారు. అసెంబ్లీ సమావేశం వెంటనే జరగాలనీ, దీనిని చర్చించాలనీ అకాలీదళంవారు భీష్మించారు. జనసంఘం పంజాబ్ శాఖవారు ఇంకొక అడుగు ముందుకు వెళ్ళి, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆ మరునాడు వ్యవసాయమంత్రి ఓ ప్రకటనచేస్తూ ఒక షరతుమీద తాను రాజీనామా చేస్తానన్నారు. తన భూమికొనుగోలు చట్టరీత్యా అక్రమమనీ న్యాయవిరుద్ధమనీ కోర్టులో రుజువైతే అప్పుడు తాము వెంటనే రాజీనామా చేస్తానన్నారు

మంత్రి పదవి అందుకున్న కెప్టెన్‌గారి ఔదార్య ప్రకటన, న్యాయాభినివేశం మెచ్చదగినవి. ప్రస్తుతానికి విషయం అభియోగ దశలోనే ఉంది గనుక ఎటు చెప్పడానికీ వీలులేదు. ఆయన రుజువర్తనుడు కావచ్చు. నిజా నిజాలు ముమ్ముందు బైటపడుతాయి కమిటీవారి నివేదికలో ఉన్నప్రకారం శ్రీరతన్‌సింగ్‌గారు 1968లో తన భార్యపేరిటా, భార్య సోదరిపేరిటా పదిహేడు ఎకరాల కాందిశీకుల భూమిని వేలంపాటలో 8500 రూపాయలకు కొన్నారట ఐతే, ప్రస్తుతం ఆభూముల మార్కెటుధర మూడులక్షల రూపాయలు దాటుతుందని తేల్చారు. పాత రికార్డులను పరిశీలిస్తే కెప్టెన్ రతన్‌సింగ్‌గారు ఆభూముల్ని తన భార్యా, ఆమె సోదరీ అనుమతి పత్రాలు ఇవ్వకుండానే కొనుగోలు చేసారట వాళ్ళపక్షాన కెప్టెన్‌గారే పత్రాలన్నిటిమీదా సంతకాలు చేసారట ఈ సందర్భంలో కమిటీవారు మూల విషయాన్ని స్ఫుటంగా వివరించారు. కాందిశీకుల భూములనేవి నిజానికి హరిజనులకు మాత్రమే విక్రయించడానికి ఉద్దేశించినవి. ఐతే ప్రారంభదశలో వేలంపాటద్వారా వాటిని విక్రయించినందువల్ల ధనవంతులనేకులు రంగంలో ప్రవేశించి వాటిని గబగబా, చాలా తక్కువధరకు కొనేస్తారట. తత్ఫలితంగా భూములేని పేదవారికీ, హరిజనులకూ ఆభూములు దక్కకుండా పోయాయట

ఈవిధంగా అక్రమ విధానాలు అవలంబించి, అవకాశాలు చేజిక్కించుకుని, భూములు కొన్నవారిలో రాజకీయ నాయకులూ, ఉన్నత ఉద్యోగులూ కలివి నలభై నలుగురు ఉన్నారని నివేదిక పేర్కొన్నది. అటువంటి పెద్దలు మొన్న బహిర్గతమైన నివేదిక మీదా, దానిని తయారుచేసిన సభ్యులమీదా ఆగ్రహించి లాభంలేదు ఇటువంటి సభ్యులలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీవారేనని గుర్తుచుకుంటే. ఇది తమ పార్టీమీద నీలాప నిందలు మోపడంకోసం బైటివారెవరో చేసిన కుట్రకాదనీ అంగీకరించాలి. సవాలు చేయడమూ, కొన్ని షరతులమీద రాజీనామా ఇస్తామని ప్రకటించడమూ అసందర్భం. అంతమాత్రాన నిష్పాక్షిక పరిశీలకులెవరూ బోల్తాపడరు చట్టరీత్యా తమచర్య నిరాక్షేపణీయమని సెలవిస్తున్న పెద్దలు ఒక ప్రాథమికాంశాన్ని అంగీకరించి తీరాలి. చట్టాలూ, శాసనాలూ, వాటి నిర్వచనాలూ ఎలాఉంటాయో అందరికీతెలుసును. ఒకానొకచర్యచట్టరీత్యాసక్రమమైనా నైతికపరంగాఅదిపరమనికృష్టచర్యకావచ్చును చట్టం అడ్డురాదనే సాకుతో నైతికనియమాలను ఉల్లంఘించడానికి ఉత్సాహపడేవారు ప్రజానాయకులుగా చెలామణీ కావడం దేశదురదృష్టం. దాలారకాల పక్రచేష్టలూ, కర్కశచేష్టలూ చట్టరీత్యాదండనార్హంకాకపోవచ్చును అంతమాత్రానదుష్చేష్టలుకాకపోతాయా? చట్టం అనుమతించే స్వార్థ చర్యలు చాలా ఉంటాయి. మన ప్రజా పరిపాలకులు— ఉదాహరణకు— తమ వేతనాలను భత్యాలనూ తామే పెంచుకోవడానికి ఏ శాసనమూ అడ్డురాదు ఎందువల్లనంటే వారే శాసన కర్తలు పదవులలో ఉంటూ ప్రభుత్వం కుర్చీమీద మహా మందిరాలలో నివసించవచ్చును విలాసాలకూ, రాజభోగతుల్య సదుపాయాలకూ లక్షలు వెచ్చించ వచ్చును. చట్టరీత్యా అభ్యంతరం లేదు ఐతే "పట్టమేలే రాజువైతే, రాజునేలే ధైవముండడా" అన్న గురజాడహితోక్తి ప్రకారం ప్రజానాయకుడు పాటించవలసిన నియమ నిగ్రహాలు ఉన్నట్లా, లేనట్లా? ఈనాడు కాంగ్రెస్ నాయకులకు గాంధీజీపేరు జ్ఞాపకం లేకపోవచ్చును. ఆయన కొలాయికట్టి పర్ణ కుటీరంలో ఎందుకు నివసించారు? డాంబికంకోసంకాదు పరమ దరిద్రనారాయణులు నివసించే దేశంలో, సాంఘిక న్యాయాన్ని సాధించవలసిన పాలకులకు, బీదరికమంటే ఏమిటో సామాన్య జీవనమంటే ఏమిటో తెలియాలంటే నిరాడంబర జీవనం అవసరం నియమ నిగ్రహాలు లేనివారు. మానవత్వాన్ని కోల్పోయి, క్రమంగా నికృష్ట స్వార్థ చింతనావరులుగా మారి, సంఘానికీ దేశానికీచీడగా తయారవుతారు. ఆ విశ్వజనీన సత్యాన్ని తెలుసుకున్న మహా మనీషి మహాత్ముడు. ఇలాంటివి చట్టాలకు అతీతమైన విషయాలు ఎలాంటి విలువలని పాలకులు ఆచరణలో పాటించాలి? తమ ప్రవర్తనద్వారా ప్రజలకు ఏవిధంగా మార్గ దర్శకత్వం వహించాలి? అవీ ముఖ్యాంశాలు

ఆత్మవంచనా, లోకవంచనా తగవు నిజం దాచినా దాగదు మన పాలకుల హృదయాలలో అనంత స్వార్థమూ, అజ్ఞాన వ్యామోహమూ ప్రవేశించాయి పదవులు వారికి పరశువేదిగా ఉపయోగిస్తున్నాయి అధికారం వాళ్ళకు హేమతారక విద్యనేర్పివేసింది స్వల్పకాలంపాటు పదవిలో ఉన్నవారే, అనల్ప సంపదలను సంపాదించగలుగుతున్నారు వారి పదవీకాలం అనులోమ నిష్పత్తిలో వారి ఐశ్వర్యం పెరుగుతుంది. నిన్న మొన్నవ్వలేని సామాన్య నాయకుడు నేడు మహామందిరాలు నిర్మించుకున్నాడు వాటిని విదేశ విలాస వస్తు సముదాయంతో నింపి వేయగలుగుతున్నాడు మన కాంగ్రెస్‌వారు "స్వదేశీ"అనే గాంధీజీ ప్రబోధాన్ని ఏనాడో అవతల పారవేసారు దేవతావస్త్రాలవంటి ఖాదీవంచెలూ, చొక్కాలూ మాత్రమే స్వదేశీ తక్కినవన్నీ విదేశ వస్తు సముదాయం. అవిధంగా జీవించడం చట్టరీత్యా సమ్మతం కావచ్చుగాని, నైతికంగా హర్షించతగినదేనా? అవినీతి జీవనం కాదా అది? ఒకరి దుశ్చర్యలను మరొకరు సమర్థిస్తూ, వెరసి అందరి నీతి బాహ్య ప్రవర్తనను అందరూ రహస్యంగా ఉంచుతూ, అలాంటి విషయాలలో ఎనలేని ఐకమత్యాన్ని ప్రదర్శిస్తూ కాలక్షేపం చేస్తున్నారు.

ఏదైనా అభియోగం వచ్చేసరికి తాము నిర్దోషులమనీ అమాయకులమనీ, రంధోలు వాయిస్తారుగాని దృష్టి అంతర్ముఖం చేసుకొని ఆలోచించరు. అన్నిటినీ కప్పిపెడతారు. ప్రజలు ఎంతి మోసించినా ఖాతరు చేయరు వారిలో సున్నితత్వం ఏనాడో హరించింది. హృదయాలు మొద్దువారాయి అంతరాత్మలు కొడిగట్టిపోయాయి. ప్రజలను శుష్కనినాదాలతో అశపెట్టి బుజ్జగించి విమర్శకులను భయపెట్టి పరిపాలన కొనసాగిస్తున్నారు. ఏ ఒక్క అభియోగము సమగ్రంగా విచారణ జరగదు. ఆ మధ్య ఒకానొక మైసూరు మంత్రి పేరు ఒక యువతి పేరుతో లంకెపడి గొప్ప సుమారానికి దారితీసింది. అంతే సద్దుమణిగింది అంతా గప్‌చిప్ ఆమె ఇప్పుడేమైందో? ప్రతికిఉందా, మరణించిందా? అధిగేవారులేరు పాలకులు ఇంతటి పతనస్థితికి వచ్చారు నీతిబాహ్య పాలకుల ప్రభుతలో దేశం జీవనాడులన్నీ క్రుంగిపోతున్నాయి జాతిదుర్గతి పాలవుతున్నది. ఇలాంటి దుస్థితికి అంతం కనుచూపు మేరకానరాదు.

ఉపఖండంలో పరిస్థితిపై పశ్చిమ రాజ్యాల అపోహల తొలగింపు

ప్రధాని ఇందిర విదేశీ పర్యటన ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా సత్ఫలితాలు

న్యూఢిల్లీ జూన్ 28 (యు ఎన్ ఐ)

యుగోస్లావియా కెనడాలలో పన్నెండు రోజుల పర్యటనవల్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమైన మూడు ఆశయాలను సాధించారు

పాకిస్తాన్ ఆడుతున్న కపటనాటకాన్ని బట్టబయలు చేయడంద్వారా, ఉపఖండంలో ప్రస్తుత పరిస్థితిపై పశ్చిమ రాజ్యాలలో ఏర్పడుతున్న అపోహలను శ్రీమతి గాంధి తొలగించారు. కెనడాతో వాణిజ్య సంబంధాలను, ఆర్థిక సహకారాన్ని పెంపొందింపచేయడానికి నూతనవాతావరణాలను కల్పించారు నవభారత నిర్మాణానికి సాగుతున్న కృషిని ఆమె వివరించి చెప్పారు

అంతేకాదు బంగ్లాదేశ్ సమస్యపై భారత-పాకిస్తాన్‌లమధ్య సాయుధ పోరాటం వలెగా మిగిలిఉన్న సమస్యల పరిష్కారానికి భారతదేశం తొలగుచూపి తీసుకున్న చర్యలను యుగోస్లావియా కెనడా ఉభయదేశాలు పక్షపాతంలేని సంయుక్త ప్రకటనలో యుద్ధఖైదీలు సివిలియన్ల తెప్పాక్షిక మార్పిడిద్వారా ఉపఖండంలో ప్రతిష్టంభనను తొలగించడానికి భారతదేశం ప్రయత్నాలను యుగోస్లావ్ కెనడా నాయకులు పూర్తిగా బలపరచినట్టు వ్యక్తమైనది.

శ్రీమతి గాంధీ తమ పయాణంలో లండన్ రోమ్ నగరాలలో కొద్దిసేపు ఆగినపుడు బాహ్య విశ్వ పాతిపదికగా భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ఆయా ప్రభుత్వ నాయకులకు విశదీకరించడానికి ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు ప్రపంచ శాంతికి భద్రతకు ముప్పు కలిగించే రీతిలో ప్రపంచం వివిధ ప్రాంతాలలో ఉత్పన్నమయ్యే అంతర్జాతీయ సమస్యల పరిష్కారంలో అలీన విధానం పాముఖ్యతపై కొత్తగా అవగాహనకు అమె తోడ్పడ్డారు.

అగ్రరాజ్యాల ఒప్పందాలు

శ్రీమతి గాంధీ కెనడా పార్లమెంట్ సమావేశంలో చేసిన ప్రసంగంలో, అగ్రరాజ్యాలు కొత్తగా కుదుర్చుకుంటున్న ఒప్పందాలు తమ ప్రాంతం నిరసనకు అగ్రరాజ్యాల యత్నాలవల్ల ఏర్పడే ముప్పు గురించి దక్కగా వివరించారు అటి ఒప్పందాలు చిన్న దేశాలు వర్ధమానదేశాల ప్రయోజనాలకు భంగకరమైన పక్షలో ప్రపంచదేశాలమధ్య విదేశాలు, అశాంతి పెచ్చు పెరిగిపోగలవని శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో పేర్కొన్నారు కూడా

వర్ధమానదేశాలు స్వశక్తిపై ఆధారపడగల స్థాయిని పెరుకోవడానికి సాగిస్తున్న కృషికి తోడ్పడేవిధంగా సంపన్నదేశాలు తమ వాణిజ్య విధానాలను మరింత వివేకవంతమైన పద్ధతిలో రూపొందించుకోవడం అవసరమని ఆమె సలహా చెప్పారు వర్ధమానదేశాలు స్వశక్తంగా అభివృద్ధికి అవకాశాలకు ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడనివ్వకుండా సంపన్నదేశాలు మానవదృక్పథం అలవరచుకోవాలని ఆమె కోరారు

అఖండ స్వాగతం

యుగోస్లావియాలోను, కెనడాలోను శ్రీమతి గాంధీకి అఖండ స్వాగతం లభించినది ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాకకు ప్రత్యేక పాముఖ్యం కలదని అల్బేనియా అట్టావా పతికలు మనంగా కీర్తించాయి పర్యాయసీ ధుశాలు, అగ్రేయాసియా ప్రాంతాలలోని చిన్న దేశాలకు ఆయుధ సరఫరాలు కొనసాగడంవల్ల ఉత్పన్నమౌతున్న ఆందోళనకర పరిస్థితి శ్రీమతి గాంధీ కెనడా, యుగోస్లావ్ నాయకుల దృష్టికి కొనివచ్చారు అమెతోతో సంబంధాలను మెరుగుపరచుకోవాలన్న భారతదేశ అభిమతం గురించి ఇరు శాల నాయకులకు ఆమె వివరించారు

చైనాతో మామూలు సంబంధాలు ఘనరుద్ధరించుకోవడమే భారతదేశ ఆశయమని అనేక సందర్భాలలో శ్రీమతి గాంధీ పేర్కొన్నారు

శ్రీమతి గాంధీ అనేక బహిరంగసభలు, సమావేశాలలో పాల్గొన్నప్పుడు సిన పసంగాలలో అధునిక భారతదేశంగురించి ఆమె స్పష్టించిన అభిప్రాయాలు ఇదివరకటి వాటికి భిన్నమైనవి అధికజనాభా దారిద్ర్యం అనావృష్టి కరువు కాటకాలు భారతదేశ సమస్యలు చిత్రించడం ఇంతవరకు ఆనవాయితీగా ఉండినది ఇన్ని సమస్యలతో సతమత మవుతున్న దేశం సాంఘిక రంగంలో సాంప్రదాయ సంకెళ్ళను ఛేదించుకొని రెండు శతాబ్దాల వలస పాలనవల్ల గూడుకట్టుకున్న జడత్వాన్ని తొలగించుకొని ఆధునిక పద్ధతులలో అభివృద్ధి సాధించడానికి జరుపుతున్న కృషిని ఆమె విశదీకరించారు

సంపన్న దేశాలనుండి - భారతదేశం కోరుతున్నది నిరాటంకమైన ప్రత్యక్ష సహాయం కాదనీ, వాణిజ్య, తదితర ఆర్థిక సంబంధాల అభివృద్ధికోసం సహేతుకమైన, సమంజసమైన అవకాశాలు మాత్రమేనని శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో పెక్కు పర్యాయాలు నొక్కి చెప్పారు.

సంపన్న దేశాలు పత్యేక సంస్థగా, లేక కూటమిగా ఏర్పడడానికి యత్నించినట్టయితే వరమాన దేశాలలో వెనుకబాటు ప్రబలి, అవాంఛనీయ పరిణామాలకు దారితీసే ప్రమాదం కలదని ఆమె హెచ్చరించారు సంపన్న దేశాల మార్కెటలో ప్రవేశానికి వర్ధమాన దేశాలకు ఇతోధిక అవకాశాలు తప్పక ఉండాలని ఆమె అన్నారు

శ్రీమతి గాంధీ కెనడా సందర్శనవల్ల ఆర్థికపరంగా ముఖ్యమైన విషయం ఈ సంవత్సరంలో ఇరుదేశాలమధ్య ఉన్నతస్థాయి చర్చలు ధిల్లీలో జరపడానికివీలయింపాయి ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాల అభివృద్ధికి నూతన అవకాశాలను అన్వేషించడం ఆ చర్చల ఆశయంగా ఉంటుంది

శ్రీమతి గాంధీ పర్యటనలో, పాకిస్తానీయులు, దామపక్షతివాదులు, ఆనందమార్గ అను చరులు కొన్నిచోట్ల నిరసన పదర్శనలు జరిపినవటికి, ప్రధాని ఏ మాత్రం నిబ్బరం కోల్పోలేదు సందేశంలో కూడా అటి ప్రదర్శనలు కొత్త వేమీకాదని ఆమె వ్యాఖ్యానించారు.

సిద్ధార్థ పరిత్యాగం నృత్యనాటిక బృందానికి ప్రశంస

హైదరాబాద్ జూన్ 28

"సిద్ధార్థుని మహాపరిత్యాగం", "తారాచంద్రుడు" అనే నృత్యనాటికలలో పాల్గొన్న విద్యార్థి కళాకారులను గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఆర్ విశ్వామిత్రస్వామి నేడు శ్లాఘించారు ఈ రెండు నృత్యనాటికలను త్వరలోనే దేశంలోని ప్రధాన నగరాలలో పదర్శించే ఏర్పాట్లు జరుగగలవని ఆయన చెప్పారు ఈ రెండు నృత్యనాటికలను డాక్టర్ స్వామి స్వయంగా రచించి, దర్శకత్వం వహించారు

సిద్ధార్థుడుగా, రెండవ నాటికలో చంద్రుడుగా నటించిన కుమారి కల్పన ధనరాజ్ అభినయ ప్రావీణ్యాలనుఆయన ప్రత్యేకంగా పశంసించారు

యశోధర తారక పాత్రలను నిర్వహించిన కుమారి మాధవికి ఈ ప్రదర్శనలో ఇచ్చిన మెడికోన ఇంటర్నేషనల్‌క్లబ్ బృందంలో విశిష్టస్థానం ఉన్నదని ఆయన అన్నారు

కుమారి ముఖర్జీ కుమారి సంయుక్త దాస్ కుమారి పీతిసక్సేనా కుమారి విజయలక్ష్మి, కుమారి పద్మిని బాలకృష్ణ, డాక్టర్ కుమారి పద్మిని సాలమన్, కుమారి మాధవి నుణిపూ కూచిపూడి, ఒడిసీ నృత్యాలు ప్రదర్శించారు

శ్రీ రామానుజులు శ్రీ నారాయణ శ్రీకేదర శ్రీకె సత్యనారాయణసింగ్ శ్రీ నరసిం హ సతీందర్ శ్రీ కేశవ్ మొదలైన సంగీత కళాకారులను ఇతరులను కూడా డాక్టర్ స్వామి పశంసించారు ఈ నృత్యనాటికలను ఈ నెల 21న రవీంద్రభారతిలో ప్రదర్శించారు నేడు కళాకారులందరిని డాక్టర్ స్వామి సత్కరించారు

బ్రెజ్నేవ్, పాంపిడౌ చర్చలు ఫలప్రదమైనట్టు అధికార ప్రకటన

పారిస్, జూన్ 28 (యు ఎన్ ఐ)

ఉభయ దేశాల మధ్య సహకారాన్ని పటిష్ఠం చేసుకోవాలనే దృఢమైన నిర్ణయాన్ని రష్యా, ఫ్రాన్స్ పునరుద్ఘాటించాయి

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత బ్రెజ్నేవ్, ఫ్రెంచ్ అధ్యక్షుడు పాంపిడౌలో మూడు రోజుల పాటు జరిపిన చర్చలపై వెలువడిన అధికార ప్రకటన ఈ విషయాన్ని పేర్కొన్నట్టు టాస్ వార్తా సంస్థ తెలుపుతున్నది

వచ్చే సంవత్సరారంభంలో మరో సారి శిఖరాగ్ర చర్చలు జరపాలని రెండు దేశాల నాయకులు నిర్ణయం గైకొన్నారు

ఉభయ దేశాల మధ్య అధినాయక స్థాయిలో సంప్రదింపులు పరస్పరావగాహన పెంపుదలకు సహకారానికి, శాంతి సాధనకు ముఖ్యమని నాయకులు అభిప్రాయ పడ్డారు

సోవియట్ యూనియన్ సందర్శించవలసిందని బ్రెజ్నేవ్ ఆహ్వానించగా పాంపిడౌ అంగీకరించారు మాస్కోకు బయలుదేరే ముందు బ్రెజ్నేవ్ అయనను ఆహ్వానించినట్లు అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఉభయ దేశాల మధ్య సహకారం పెంపొందుతుండడం పట్ల బ్రెజ్నేవ్, పాంపిడౌ సంతృప్తి వ్యక్తం చేసినట్టు ప్రకటన పేర్కొన్నది వారి చర్చలు పరస్పర వగాహనా యుతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో జరిగాయి"

'కమ్యూనిస్టు కమ్యూనిస్టేతర దేశాల మధ్య సంబంధాలను సన్నిహిత కృషితో పరిష్కరించడానికి అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి వాస్తవికమైన అవకాశాలు" నేడు ఉన్నాయని బ్రెజ్నేవ్ నిన్న ఇక్కడ తన గౌరవార్థం పాంపిడౌ ఏర్పాటు చేసిన విందులో పసంగిస్తూ అన్నారు

"పచ్చన్న యుద్ధ" పమాదాలనుతొలగించడానికై ఇప్పటికే ఎంతో కృషిజరిగిన దని బ్రెజ్నేవ్ విపించారు

అణ్వస్త్రయుద్ధ పమాదం నివారణపై రష్యా-అమెరికా ఏకీభావం చాలా ముఖ్యమైనదని "ఈ రెండు దేశాలమధ్య అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించడమేగాక ఇతర దేశాలకు కూడా అట్టి పమాదాన్ని తగ్గించడం పధానం" అని ఆయన అన్నారు

యూరప్‌ఖండం అంతటా శాంతియుత సహకారాన్ని పెంపొందించడంలో రష్యా, ఫ్రాన్స్ ప్రముఖ పాత వహించగలవని బ్రెజ్నేవ్ తమ విశ్వాసాన్ని పకటించారు

వియన్నాలో శాంతి ఒప్పందం జరిగినందుకు హర్షం పకటిస్తూ, పపంచంలో క్లిష్ట సమస్యలలో ఒకదానిని అది పరిష్కరించినదని ఆయన అన్నారు పశ్చిమ ఆసియా సమస్యను పరిష్కరించడం ఆవశ్యకమనే భావన బలపడుతున్నది"అని ఆయన వివరించారు

బ్రెజ్నేవ్‌తో చర్చలు తాము ఆశించిన ఫలితాన్ని ఇచ్చాయని పాంపిడౌ తన పసంగంలో అన్నారు ఈ చర్చలు మా రెండు దేశాల పజలకు, యూరప్‌కు, పపంచ శాంతికి పయోజనకరమైనవిగా మెరుగు ఎప్పగలము అని ఆయన అన్నారు

"వ్యక్తిగతంగా మిమ్మల్ని కలుసుకుని చర్చలు జరపడం నాకెప్పుడూ హర్షదాయకమే ఇవి మన రెండు దేశాలమధ్య గల సంబంధాలను పవిత్రం చేయగలవు" అని ఆయన బ్రెజ్నేవ్‌తో అన్నారు

వేర్పాటు కాంగ్రెస్ వాదుల ఏకాభిప్రాయం

(15 పేజీ తరువాయి)

కోరినది జూన్ 30న కార్యవర్గం తిరిగి సమావేశమైనపేదికను పరిశీలిస్తుంది

పజాధిపాయ సేకరణ త్వరలో జరుపడానికి కేంద్రం ఆమోదిస్తే, ఆ పతిపాదనకు ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం వ్యతిరేకంకాదని ఒక పశ్నకు జవాబిస్తూ శ్రీ కృష్ణమూర్తి నాయుడు తమ వైఖరిని స్పష్టం చేశారు.

జూన్ 30న కేంద్ర నాయకుల రాకను గురించి ప్రశ్నించగా తమను ఆహ్వానించడమే గనుక జంగిలో ఎవరు వెళ్ళి చూట్టాలో నిర్ణయించుకోవాలంటే ఆయన అన్నారు. ఆహ్వానం కోసం ఎదురుతెన్నులు మాత్రం చూడదలచలేదని ఆయన అన్నారు.

ఐనవాళ్ళు సేకరణకు

ఆంధ్రసేన సిద్ధత

విజయవాడ రాష్ట్ర ఎల్లలకు సమస్యపై పజాభిపాయాన్ని తెలుసుకునే నిమిత్తం జనవాక్యసేకరణ జరిపాలనే పతిపాదనకు ఆంధ్రసేన నేడు సిద్ధత పకటించింది

జూలై ఒకటిన సదస్సు

(15 పేజీ తరువాయి)

ఏకైక పరిష్కారమని స్పష్టం చేశారు

ఒకరి పరిస్థితి నొకరు అవగాహన చేసుకోవడంలో నిజమైన సమస్యక ఉందిగాని ఏవో అపుకులబొంత పరిష్కారాలు చేసినా అవిశ్వాసం విద్వేషం పెంచుతూ పోవడం లో లేదని తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు అన్నారు

జె ఆంధ్ర జె తెలంగాణ సదస్సు లక్ష్యం పరస్పర అవగాహనతో స్నేహపూర్వకంగా విడిపోవడానికి పాతిపదిక నిర్మించడమని శ్రీ సత్యనారాయణరెడ్డి అన్నారు

ఈ సదస్సు జె ఆంధ్ర ఫెడరేషన్ తెలంగాణ పజాసమితి తెలంగాణ సమన్వయ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్నదని

అధికారం కోసం పెనుగులాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ మురాలను ఒక గాటికి తీసుకురావడానికి కేంద్ర తుది పయత్నాలు సాగిస్తున్న ఈ తరుణంలో పరస్పర అవగాహనతో విడిపోయి పత్యేక రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవడం ఎవరికి కర్తవ్యమన్న విశ్వాసాభిపాయాన్ని ఆంధ్ర తెలంగాణ నాయకులు ఒకే వేదిక నుండి పకటించడం కోసం ఈ సదస్సు జరుగనున్నదని ఆయన పకటించారు

ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ రావూరి సత్యనారాయణ ఆహ్వాన సంఘ అధ్యక్షులుగాను ఇవ సమ నాయకుడు శ్రీ భగవన్‌లాల్ పెజుధ్వజ వర్గీయ, సోషలిస్టు నాయకుడు శీతల్ సింగ్ లు వ్యక్తి, ఉపాధ్యాయులుగాను త్రియుతులు కేశవ రావుయాదవ్ ఎ నరేంద్ర కార్యదర్శులుగాను ఎన్నికైనట్లు ఆయన పకటించారు

సదస్సు రాజేంద్రనగర్‌లోని సరోజినీదేవి హాలులో జరుగుతుంది. ఆదివారం జూలై 1న ఉదయం 9-30 గంటలకు ఆంధ్ర, తెలంగాణాల పతాకాల ఆరోహణ, 10 నుండి పతినిధుల సభ, సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ జరుగుతాయి.

ఆస్పత్రుల సిబ్బందికి కార్మిక సంఘాలు ఏర్పరచుకొనే హక్కు

సుప్రీంకోర్టు ఉత్తర్వువల్ల ఆటంకం ఉండదని రాష్ట్రానికి కేంద్రం సూచన

హైదరాబాద్ జూన్ 28 (ఎ.ఎన్.ఐ)

ఆస్పత్రుల సిబ్బంది కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొనే హక్కునకు 1970 ఏప్రిల్ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఎటి ఆటంకము ఏర్పడజాలదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిందని రాష్ట్ర వైద్య శాఖ సిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ జి రామచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

ఆస్పత్రుల సిబ్బంది కార్మిక సంఘాలను సిబ్బంది సంఘాలుగా మార్చాలని ఒత్తిడి చేయ నవసరం లేదని, కార్మికసంఘాలతోనే చర్చలు జరుపవచ్చు నని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిందని కూడా ఆయన చెప్పారు

ఎపి టియుసి అధ్యక్షుడు రాష్ట్ర వైద్య శాఖ సిబ్బంది సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ పలుసార్లు ఈ విషయమ కేంద్ర ప్రభుత్వానికి దేసిన విజ్ఞప్తుల ఫలితంగా కేంద్ర పభుత్వం ఈ చర్య తీసుకున్నదనీ ఇది ఎంతో హర్షించదగిన విషయమనీ ఆస్పత్రి సిబ్బంది ఈ విజయాన్ని పురస్కరించుకొని ఇతర కార్మికసంఘాల తోడ్పాటుతో విజయోత్సవ సభలు నిర్వహించాలని కోరుతున్నానన

చర్చలకు ఇండియా అంగీకరించినట్టు సమితికి పాకిస్తాన్ లేఖ

న్యూయార్క్, జూన్ 28 (పి టి ఐ)

పాక్ యుద్ధఖైదీలు బంగ్లాదేశ్ పాకిస్తాన్ లోనిసివిలియన్ల పరస్పరాంగీకారంలో భారత-బంగ్లాదేశ్‌ల సంయుక్త ప్రతిపాదనలపై చర్చలకుగాను అధికారుల సాయి ప్రతినిధివర్గాన్ని పంపడానికి ఇండియా అంగీకరించినదని ఇస్లామాబాద్‌నుండి సమాచారం వచ్చినట్లు ఐక్యరాజ్యసమితి సహాయకార్యదర్శి బాల్‌దేవ్‌కు పాకిస్తాన్ తెలియచేసినది

ఐక్యరాజ్యసమితి ప్రతినిధి విలియమ్ పాపెల్. రోజువారీ పత్రికాగోష్ఠిలో నేడు దీన్ని చెప్పారు దీని పై వ్యాఖ్యానించడానికి బాల్‌దేవ్ అందుబాటులో లేరు

ఉమ్మడి ప్రతిపాదనలపై ఇండియాలేకకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పాకిస్తాన్ సమాధానం ఢిల్లీలో అందినదని ఈ లేఖలోని అంశాలేమిటో తెలియదని వారి వర్గాలవారు చెప్పారు

బంగ్లాదేశ్‌లో యుద్ధఖైదీల విచారణపై స్థితి ఇబ్బందులు పడుచున్నారు. దరఖాస్తు పెటుకొని ఆ దరఖాస్తు విచారణకు వస్తున్న తరుణంలోనే పాకిస్తాన్ యీ సమాధాన లేఖ ఎందుకు వ్రాసినదో పరిశీలకులకు అర్థం కావడంలేదు

దళితవర్గాలు ప్రధానికి అండగా ఉండాలని అస్గర్ హుసేన్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 28

దళితవర్గాల పయోజనాల రక్షణకుకృషి చేస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి పూర్తి మద్దతు ఇవ్వాలని అల్పసంఖ్యాకులు బలహీనవర్గాం అఖిల భారత సమాజ్వాది అధ్యక్షులు సయ్యద్ అస్గర్ హుసేన్ కోరారు

ఇదివరకు ఇక్కడి ఒక విలేకరుల సమావేశంలో పసంగిస్తూ సంపన్నవర్గాలవారు తమ రాజకీయ ఆర్థికబలంతో సమాజంలోని మిగతావర్గాల వారిని దోపిడి చేస్తున్నారని ఆయన అన్నారు అల్పసంఖ్యాకులు బలహీనవర్గాలవారు తమ హక్కులకై పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడాలని సమైక్యరాష్ట్రంలోనే బలహీనవర్గాల పయోజనాలకు రక్షణగలదని అస్గర్ హుసేన్ అన్నారు

మాజీ మంత్రి జి. సి. వెంకన్న సంపన్న బలహీనవర్గాలకు తోడ్పడాలని కోరారు

ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె వెంకటస్వామి యువజన నాయకుడు ఎస్ యాదగిరి మాజీఎమ్మెల్యే సత్యుడు ఎస్ నాగప్ప జి. రామస్వామి, సి సుందరరాజ నాయుడు, మహ్మద్ హాయత్‌పాషాబ్, డి వెంకటేశ్వరరావు డి శేషయ్య శాసన సభ్యుడు ఎం. నాథాదాస్ ఈ సమావేశంలో ప్రసంగించారు

అస్సాంలో వరదల వల్ల లక్ష మందికి నిరాశ్రయం

లఖింపూర్ (అస్సాం), జూన్ 28 (యు ఎన్ ఐ)

గోయిల్పారా జిల్లాలోని లఖింపూర్ పట్టణం ప్రస్తుతం వరదబాధితుల సహాయక శిబిరాలతో నిండిఉంది

వరదబాధవల్ల చుట్టుప్రక్కల గ్రామాలనుండి తరలివచ్చిన ప్రజలు పట్టణంలో వీలున్న చోటల్లా ఆశ్రయం ఏర్పాటు చేసుకుంటున్నారు

